31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
శనివారం 04 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం




**మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని. మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని విజయపురి కాలనీలోని ఆయన విగ్రహానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆనాడు నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకించి ఉద్యమించిన దొడ్డి కొమరయ్య స్ఫూర్తి ప్రధానం అని ఆయన తెలిపారు. హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడిన రోజున తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సహకారం కావాల్సిందన్నారు. -2లో



## ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తుంది

- సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుంది
- మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం
- నామినేటెడ్ పోస్టుల భర్తీ జాప్యం వెనుక రాజకీయ కారణాలున్నాయి
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి పాలన పై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని, మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమని, నామినేటెడ్ పోస్టుల భర్తీ జాప్యం వెనుక రాజకీయ కారణాలున్నాయని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని తన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏ పార్టీలో చేరాలన్నది అభిమానుల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు. బీజేపీ, బీఆర్ ఎస్ నాయకులు తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో లేనని స్పష్టం చేసిన ఆయన, నామినేటెడ్ పోస్టుల భర్తీ జాప్యం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని సూచించారు. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినా అమలు కాలేదని, దీంతో తన సహచరుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన లక్ష కోట్లు కొట్టుకుపోయాయనే వ్యాఖ్యలను జీవన్ రెడ్డి ఖండించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజ్లు మొత్తం ప్రాజెక్ట్ ఒక భాగం మాత్రమేనని, వాటి పునరుద్ధరణకు సుమారు 500 కోట్ల రూపాయలే సరిపోతాయని చెప్పారు. ప్రాణహిత నది జలాలను వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తుమ్మిడిహెట్టి వద్ద చేపట్టిన ప్రాజెక్ట్ ప్రయత్నాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల వద్ద నిర్మాణ లోపాలు లేదా నిర్వహణ లోపాల కారణంగా పిల్లర్లు కుంగిపోయి రెండు సంవత్సరాలు గడిచినా పునరుద్ధరణ జరగకపోవడం దురదృష్టకరమన్నారు. నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక వచ్చినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు ప్రాణాధారం అని పేర్కొంటూ, హైదరాబాద్ తాగునీరు, పారిశ్రామిక అవసరాలు, మూసీ నది శుద్ధి కూడా ప్రాణహిత జలాలపైనే ఆధారపడి ఉన్నాయని తెలిపారు. మేడిగడ్డ పునరుద్ధరణ లేకపోతే దాదాపు 18 లక్షల ఎకరాలకు నీటి సరఫరా దెబ్బతింటుందని హెచ్చరించారు. ఇక ప్రభుత్వం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తెలంగాణ సమాజం క్షమించదని హెచ్చరించారు. వెంటనే మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజ్ల పునరుద్ధరణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయంగా రాష్ట్రంలో పరిస్థితులు మారుతున్నాయని, గతంలో కేసీఆర్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి వచ్చినట్లే ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనపై అసంతృప్తి పెరుగుతోందన్నారు.



## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంచిర్యాల) ఏప్రిల్ 3. :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో మంచిర్యాల జిల్లా స్థాయి కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యతిథులుగా హాజరై టీపీసీసీ 2లో

## జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం



- ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలి
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ హాజరైన పోలీస్ కమిషనర్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 3 :** ఈనెల 5వ తేదీన ఆదివారం కరీంనగర్లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు 119 జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరపున జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కనీవినీ ఎరగని రీతిలో ఘనంగా జరుపుకుందామని చొప్పదండి -2లో



## ఇందిరమ్మ పథకంతో సొంతింటి కల సాకారం

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** ఇందిరమ్మ పథకంతో సొంతింటి కల సహకారం అవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మండలం అనంతారం గ్రామానికి చెందిన షేక్ సాధుల్ల షేక్ ఇమామ్ భీ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని శుక్రవారం గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి కానుకగా -2లో

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**-నవవధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, ఒడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ, ఏప్రిల్ 03 :** పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి సోదరుడు కట్కూరి ఆదిరెడ్డి పుత్రిక వివాహ వేడుక శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ వేడుకకు నియోజకవర్గంలోని పలువురు ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై నవవధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి,ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు పొరండ్ల సంతోష్, పసుల రమేష్, దాసరి బిక్షపతి, కొత్తపెల్లి రవీందర్,దావు పరమేశ్,బొచ్చు మోహన్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి, వివాహ వేడుకలో సందడి చేశారు.ఈ వేడుకకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, బంధుమిత్రులు హాజరయ్యారు.

## ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు

**-మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం : పాస్టర్ దూడ మహేష్**



**చురకలు ప్రతినిధి,మంథని, ఏప్రిల్ 3 :** ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు ప్రభువు అని, ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని, క్రీస్తు బోధ నలు ప్రపంచశాంతికి దిక్సూచి అని, యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని పాస్టర్ దూడ మహేష్ పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా శుక్రవారం మంథని మున్సిపల్ పరిధి శ్రీపాదకాలనీ సీయోను చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం పొందాడని, ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అని, మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని అన్నారు. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. జీసస్ బోధనలతో ప్రపంచ శాంతి మయం కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. యేసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన భక్తుల కోసం ప్రాణాలు అర్పించిన గొప్పమహా నీయుడని ఆయనను కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు.

## హుజురాబాద్‌కు నేడు కేంద్రమంత్రి బండి సంజయ్

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 3 :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం హుజూరాబాద్ లో పర్యటించనున్నారు. మండలంలోని సిరిసపల్లి శివారులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ కం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ స్థలాన్ని ఆయన పరిశీలించనున్నారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా హుజరాబాద్ లో గత రెండు వారాలుగా ఆందోళన జరుగుతున్న విషయం తెలిసిందే. ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన ఉధృతమవుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బంద్ కూడా జరిగింది. ఈ విషయంపై కేంద్రమంత్రి బండి సంజయ్ హుజురాబాద్ లో పర్యటిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కార్మిక మైనింగ్ ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా ఇంచార్జ్.మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు.ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావాద్,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఎమ్మెల్సీ దండే విఠల్,మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ రెడ్డి తోపాటు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం మహేష్ గౌడ్ చేయించారు.ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో సీనియార్టీ ప్రతిపాదికనే పదవులు ఇస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అన్నారు.అన్ని పార్టీల్లో గ్రూప్ రాజకీయాలు ఉంటాయి.అవి అన్ని పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలి అని కోరారు.బిఆర్ఎస్ పార్టీ పది ఏండ్లు చేసిన అరాచకాలు కాంగ్రెస్ పార్టీ ఎత్తి చూపింది.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణల ను తిప్పి కొట్టాలి అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్,మిషన్ భగీరథ పథకాల్లో భారీ స్కాం జరిగింది. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అప్పుల రాష్ట్రం గా మార్చింది అన్నారు.ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నాం.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కూడా సంక్షమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వంలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం అని గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయలను వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి అని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ సోనియాగాంధీ ఫ్యామిలీ త్యాగాల పార్టీ.కాంగ్రెస్ పార్టీ కోసం ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించారు అన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు రావాలి..పార్టీ గుర్తింపు ఇస్తుంది అని పేర్కొన్నారు.పిసిసి ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూబిఆర్ఎస్ నిర్బంధ పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారు.అక్రమ కేసులు అనుభవించారు అని ఆరోపించారు.కార్యక్తల వల్లే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది అని స్పష్టం చేశారు.65 ఏండ్ల కాంగ్రెస్,టీడీపీ పాలన లో చేయలేని అప్పులు బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసింది అని స్పష్టం చేశారు.కేసీఆర్ హయాంలో 8 లక్షల అప్పులు దాటింది అని అప్పుల కు వడ్డీలు కడుతూనే సంక్షమ పథకాలు అందిస్తున్నాం అన్నారు.నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

# ఘనంగా నిర్వహిద్దాం

**మొదటి పేజీ తరువాయి...**ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.ఈనెల 5వ తేదీన జరగనున్న మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ దళిత సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన కరీంనగర్ సివిల్ హాస్పిటల్ పక్కన జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహించే వేడుకలకు అధికారులు ప్రజాప్రతినిధులు దళిత సంఘాల నాయకులు వివిధ గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. ఈసారి గతంలో కంటే కనీవినీ ఎరగని రీతిలో మును పెన్నడు జరగని విధంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతోత్సవాలను నిర్వహించుకుందామని తెలిపారు. అదేవిధంగా ఈనెల 14వ తేదీన భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసమని మహనీయులు పుట్టింది ఏప్రిల్ మాసంలోనేనని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన దళితులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకంతో....

**మొదటి పేజీ తరువాయి....** చీర ను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక ఇండ్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.జగిత్యాల పట్టణంలో 4500 డబల్ బెడ్ రూం ఇండ్ల ను నిర్మించామని, పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతో నేడు సాధ్యం అయిందన్నారు. అర్హులైన అందరికీ రెండవ విడత లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో గ్రామ గ్రామాన ఇండ్ల నిర్మాణం నెలకొందని అన్నారు.ప్రభుత్వంతో పని చేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గట్టు సతీశ్, బాల ముకుందాం, సర్పంచ్ బత్తిని రవీణ మహేశ్, ఉప సర్పంచ్ సునంద, వార్డు సభ్యులు గాదె మధు, చిలువేరి నాగరాజు, కార్యకర్తలు గాదె శ్రీనివాస్, అనవేని తిరుపతి, గుగ్గిళ్ల గంగన్న, శ్రీపాల్, గుట్రాజ్ పల్లి సర్పంచ్ వాసాల మల్లేశ్, మాజీ ఎంపీటీసీ దమ్మ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి...


**మొదటి పేజీ తరువాయి...**హైదరాబాద్ రాష్ట్రం నుండి తెలంగాణ కల ఏర్పాటు కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడం 56, 58 సంవత్సరాలు ఒక విధంగా మళ్లీ పరాయి పాలనలో జీవన కొనసాగింపు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు.కెసిఆర్ ఉద్యమ నాయకుడిగా తెలంగాణ స్ఫూర్తి నింపే విధంగా ఉద్యమానికి స్ఫూర్తిని ఇవ్వడం, తెలంగాణ రాష్ట్ర కల సహకారం కావడం ప్రభుత్వ ఫలాలు అందరికీ చేకూరేలా దొడ్డి కొమురయ్య స్ఫూర్తి తో ముందుకు పోవాలన్నారు.

# స్తంభించిన హుజురాబాద్

**-డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా బంద్ సక్సెస్**

**-డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెనక్కి తీసుకోవాలి: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**






**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 3 :** హుజురాబాద్ మండలం సిరిసపల్లిలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక పట్టణంలో శుక్రవారం బంద్ జరిగింది. శుక్రవారం గుడ్ ఫ్రైడే కావడంతో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయలేదు. అయితే వ్యాపార వర్గాలు పూర్తి బంద్ పాటించాయి. సినిమా హాళు ్ల, పెట్రోల్ బంకులు, హోటళ్లు, దుకాణా లు మూసి ఉంచారు. వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. పెద్ద ఎత్తున జేఏసీ నేతలతో, బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి ద్విచక్ర వాహ నంపై తిరుగుతూ బంద్ ను పర్యవేక్షిం చారు. అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు బంద్ కు మద్దతు ఇచ్చాయి. జేఏసీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలిపారు. గత రెండు వారాలుగా దీక్షలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకపో వడం దారుణమని ఆయన విమర్శిం చారు. ప్రభుత్వం కచ్చితంగా డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో కచ్చితంగా వెనక్కి తగ్గాలని, ప్రజలు డంపింగ్ యార్డ్ నిర్మాణ పనుల ను అడ్డుకుంటారని, డంపింగ్ యార్డ్ కు ఎవరు కూడా టెండర్లు వేయొద్దని, నిర్మాణ పనులను జరగనివ్వమని ఆయన హెచ్చరించారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చట్టం చారిత్రాత్మకం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ : జువ్వాడి నర్సింగ్ రావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 03 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఆమోదం పొందిన "ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ జవాబుదారీతనం బిల్లు-2026" చారిత్రాత్మకమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ ఆధ్వర్యంలో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అలాగే జువ్వాడి నర్సింగరావు చిత్రపటాలకుపాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి సామాజిక బాధ్యతతోనే ఈ బిల్లు సాధ్యమైందని కొనియాడారు సీనియర్ సిటిజన్స్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ కోరిక మేరకు ప్రహరీ గోడ నిర్మాణానికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుండి రూ. 3లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని కూడా అందజేసి నట్లు చెప్పారు వృద్ధులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ "వయోవృద్ధుల సంరక్షణ చట్టం-2007"తోపాటు తాజా బిల్లుపై అవగాహన కల్పించారు. ఈ చట్టంతో ఉద్యోగులు ఉపాధ్యాయులు అధికారులు తమ తల్లిదండ్రులపట్ల బాధ్యతగా వ్యవహరించేలా మారుతుందని అన్నారు . అలాగే తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై కూడా చర్యలు తీసుకునే లా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, సీనియర్ సిటిజన్స్ సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి బాధ్యులపై అధికారులపై చర్యలు తీసుకోవాలి

**-జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బింగి వేణు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి సన్నిధిలో చిన్న జయంతి ఉత్సవాల్లో భాగంగా చలువ పందిళ్లు కూలిపోయిన ప్రమాదానికి బాధ్యులపై అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బింగి వేణు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వామి చిన్న జయంతి రోజు లక్షల భక్తులు నడుచుకుంటూ వందల కిలోమీటర్ల నుండి అంజన్న దర్శనం కోసం ఎండలో చెప్పులు లేకుండా చిన్న జయంతి రోజు అంజన దర్శనం చేసుకుని, మాల వేసుకున్న స్వాములు, మాల విరమణ, భక్తులు, సహజ దర్శనం కోసం లక్షలమంది వస్తూ ఉంటే కొండగట్టు అధికారులు మాత్రం ఎప్పటిలాగే నాసిరకం పందిళ్లు, లడ్డు ప్రసాదాల విక్రయాల దగ్గర కూడా నాసిరకంగా తయారు చేశారని ఆరోపించారు. భక్తుల దర్శనానికి ఇలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో భక్తులకు చాలా ఇబ్బంది కలిగిందన్నారు. గుత్తేదారులు, అధికారులు కలిసి కాసులకుమ్మక్కై, చిన్నజయంతి రోజు జరిగే ఏర్పాట్లను గుత్తేదారులు ఏ రకంగా నాసిరకంగా ఏర్పాటు చేసినా కూడా కొండగట్టు ఆలయ అధికారులు మాత్రం చూసి చూడనట్లు ప్రవరిస్తున్నారన్నారు. ఇటీవలే జరిగిన సంఘటన వల్ల గుత్తేదారు నాసిరక పనులు వేయడం వల్ల పందిళ్ల కింద సేద తీరుతున్న భక్తుల మీద పందిళ్లు కూలి కొంత మంది భక్తులకు తీవ్ర గాయాల య్యాయని, తీవ్రంగా గాయ పడిన వారిని ఆసుపత్రికి తీసుకు పోవడంలో కూడా అధికారులు అలసత్వం ప్రదర్శించారన్నారు. గాయపడిన వారికి రూ. 5లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. చలవ పందిళ్ళు నాసిరకంగా వేసిన గుత్తేదారున్నారో వారి మీద చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, కెల్లెటి రమేష్, పిల్లి రాజశేఖర్, పొనుగంటి గౌతం, నక్క ఆనందం పాల్గొన్నారు.

# తెలంగాణలో ఫసల్ బీమా యోజన అమలు చేయాలి

**-అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం**



**చురకలు విలేఖరి, పెగడపల్లి, ఏప్రిల్ 03 :** జగిత్యాల జిల్లాలో గత మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి మామిడి, మొక్కజొన్న, వరి పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారని పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి రైతులను ఆదుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మర్రిపెల్లి సత్యం మాట్లాడుతూ...జగిత్యాల జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే పరిశీలించాలని కోరారు. రైతుల పట్ల ప్రకృతి కన్నెర్ర చేయడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అందుబాటులో లేనందున రాష్ట్ర ప్రభుత్వమే రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారంగా ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఆకర్షణీయ పథకాలతో రెండు లక్షలు రుణమాఫీ ఎకరాకు 15000 రైతు భరోసా, కౌలు రైతులకు కూడా రైతు భరోసా, 500 రూపాయల బోనస్ కూడ ఇస్తామంటూ బోగస్ మాటలు చెప్పి రైతుల ఓట్లు వేయించుకొని రైతులను మోసం చేయటం సబబు కాదని విమర్శించారు. రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండ ఉన్న సమయంలో అకాలవర్షాలు కురవడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులుగంగుల కొమురెల్లి, ప్రధానకార్యదర్శి తోడేటిగట్టయ్య, బిజెపి మండల నాయకులు కదారి జనార్దన్, కోట మల్లేష్, ఐక్కుల హరీష్, తడగొండ శ్రీనివాస్, పెద్ది బీరయ్య, రాజిరెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ రఘు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్,03 :** మెట్‌పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మైత్రి ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు ఆసుపత్రిని ప్రారంభించి వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి ఆసుపత్రులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జేవన్ వెంకట్, సునీత దేవి, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, అల్లూరి మహేందర్ రెడ్డి, పల్లి శేఖర్ గౌడ్, దేవేందర్ గౌడ్, రాజన్న, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# సైడ్ ఇవ్వలేదని ఆర్టీసి డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ దాడి

**-జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ డ్రైవర్ పై ఆటో డ్రైవర్ దాడి చేసిన సంఘటన శుక్రవారం జగిత్యాలలో చోటుచేసుకుంది. జగిత్యాల టౌన్ పిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్నాకర్ కథనం ప్రకారం వరంగల్ డిపోకు చెందిన బస్ డ్రైవర్ వరంగల్ నుండి బయలుదేరి నిజామాబాద్ వెళు తుండగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బస్ డ్రైవర్ సైడ్ ఇవ్వలేదని ఆటో డ్రైవర్ దాడి చేసినట్లు తెలిపారు. బాధిత బస్ డ్రైవర్ మహ్మద్ జలీల్ టౌన్ పోలీసులను ఆశ్రయించగా, అతనిపై దాడి చేసిన ముసుకు ప్రదీప్ అనే ఆటో డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, పట్టణ ఎస్సై సుప్రియ దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కరుణాకర్ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో హనుమాన్ భక్తులకు గాయాలు





**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** హనుమాన్ భక్తులు ప్రయాణిస్తున్న ఓ కారు ముందు టైర్ పగలడంతో అదుపు తప్పి కారు చెట్టును ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు హనుమాన్ భక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో స్వల్ప గాయాలు అయినప్పటికీ పెను ప్రమాదం తప్పినట్లయింది. జగిత్యాల రూరల్ మండలం తక్కళ్ళపల్లి వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే వారిని జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ముందు టైరు పేలి, వాహనం అదుపుతప్పడం వల్ల చెట్టును ఢీకొట్టిందని తెలుస్తోంది. గాయపడిన హనుమాన్ భక్తులు భూపాల్ పల్లి జిల్లా మహాదే పూర్ మండలం. అన్నారం గ్రామానికి చెందినవారని తెలిసింది. ఘటనపై జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తి గంగలో మునిగే సప్తాహం...ధర్మపురిలో చాలీసా పారాయణం

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**

భారతీయ ఆధ్యాత్మిక వైభవం జగత్ప్రసిద్ధమైనది. సనాతన ధర్మం అందించిన అనేక భక్తి మార్గాలలో సామూహిక ఆరాధన, నామ సంకీర్తనకు అత్యున్నత స్థానం ఉంది. మానవుని అంతరంగ మథనానికి, సమాజ హితానికి వారధిగా నిలిచే ఇటువంటి ప్రక్రియలలో హనుమాన్ చాలీసా పారాయణ సప్తాహం ఒక మహోన్నత ఆధ్యాత్మిక యజ్ఞం.రామదూతగా, బుద్ధిమంతులలో అగ్రగణ్యుడిగా కీర్తించబడే ఆంజనేయ స్వామి ఆరాధన భక్తులకు కొండంత అండ.గోదావరి తీరాన ప్రకృతి ఒడిలో,పవిత్ర ఆధ్యాత్మిక పరిమళాల మధ్య వెలసిన పుణ్యక్షేత్రం ధర్మపురిలో ప్రస్తుతం జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణ సప్తాహం కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదు, అది భక్తి, సంస్కృతి, సామాజిక ఐక్యతల అపూర్వ సంగమం.దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ధర్మపురి క్షేత్రం అనాదిగా ముముక్షువులకు,భక్తులకు కల్పవృక్షంలాంటిది. నవనారసింహ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఈ పుణ్యభూమిలో హరిహర ద్వైతానికి తావులేకుండా శివకేశవుల సమన్వయ స్వరూపం సాక్షాత్కరిస్తుంది.బ్రహ్మ,విష్ణు, మహేశ్వరుల త్రిమూర్తి తత్త్వం ఇక్కడ కేంద్రీకృతమై ఉండటం ఈ క్షేత్ర విశిష్టత.ఇటువంటి పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రంలో, ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా సప్తాహం ఈ క్షేత్ర మహిమను దిగంతాలకు వ్యాపింప జేస్తోంది."మనోజవం మారుత తుల్యవేగం"అంటూ ప్రారంభమయ్యే మారుతి స్తుతితో ధర్మపురి పురవీధులు మారుమోగు తున్నాయి. మనసును నిగ్రహించడంలో వాయువేగంతో సమానమైన శక్తి కలవాడు, ఇంద్రియాలను జయించిన ధీశాలి అయిన హనుమంతుని స్మరణ మానసిక ప్రశాంతతకు తొలి మెట్టు.ఈ ఆధ్యాత్మిక మహోత్సవం 2026, మార్చి 29వ తేదీ ఆదివారం నాడు అత్యంత వైభవంగా ప్రారంభమైంది.ఆరంభంలో నిర్వహించిన నగర సంకీర్తన భక్తులలో ఒక నూతన ఉత్తేజాన్ని నింపింది.శ్రీ లక్ష్మీ






నరసింహస్వామి దేవస్థానంలోని శేషప్ప కళావేదిక ఈ మహా యజ్ఞానికి వేదికగా నిలిచింది.ప్రముఖ గాయకులు,కళారత్న పురస్కార గ్రహీత సంగనభట్ల నరేందర్ శర్మ నేతృత్వంలో జరుగుతున్న ఈ పారాయణ సప్తాహం భక్తుల హృదయాలను భక్తిరసంలో ఓలలాడిస్తోంది.ప్రతి రోజూ సాయంత్రం 5:30గంటల నుండి రాత్రి 7:00 గంటల వరకు సాగే ఈ కార్యక్రమం భక్తి,సంగీతం, సాహిత్యాల మేళవింపుగా సాగుతోంది. సంగీత ప్రాధాన్యత కలిగిన ఈ పారాయణంలో భక్తులు స్వయంగా గొంతు కలపడం వల్ల ఆ ప్రాంతమంతా ఒక అనూహ్యమైన కంపనలు చోటు చేసుకుంటున్నాయి.హనుమాన్ చాలీసా ఆవిర్భావం వెనుక ఒక గొప్ప చరిత్ర ఉంది.పరమ భక్తుడు గోస్వామి తులసీ దాసు కారాగారంలో ఉన్న సమయంలో ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకోవడానికి ఆర్తితో రచించిన 40చౌపాయిల సముదాయమే ఈ చాలీసా.ఇందులో హనుమంతుని అద్భుత శక్తులు, ఆయన చేసిన రామ కార్యాలు,సుగ్రీవునికి చేసిన మేలు,లంకలో చూపిన పరాక్రమం అత్యంత ప్రాధాన్యతతో కూడి ఉంటాయి. చాలీసా పారాయణం వల్ల భయం తొలగి ధైర్యం కలుగుతుందని, ముఖ్యంగా శారీరక రోగాలు, మానసిక ఆందోళనలు నశిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.విద్యార్థులకు ఏకాగ్రతను, యువతకు క్రమశిక్షణను,పెద్దలకు మానసిక స్థైర్యాన్ని అందించే అమోఘమైన శక్తి ఈ స్తోత్రంలో ఉంది. ధర్మపురిలో జరుగుతున్న ఈ సప్తాహంలో ప్రతి అక్షరం ఒక మంత్రంగా మారి భక్తుల అంతరాత్మలను శుద్ధి చేస్తోంది. ఈ కార్యక్రమం కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా సామాజిక సమరసతకు ప్రతీకగా నిలుస్తోంది.సాయంత్రం వేళల్లో భక్తులు కులమతాల కతీతంగా ఒకే వేదికపై కూర్చుని సామూహికంగా పారాయణం చేయడం వల్ల సమాజంలో సౌహార్దత పెరుగుతుంది.సామూహిక ప్రార్థనకు శక్తి అధికమని పెద్దల మాట. అందరూ కలిసి ఒకేలయలో హనుమంతుడిని కీర్తిస్తున్నప్పుడు కలిగే ఐక్యత భావం సమాజంలోని విభేదాలను తొలగించడానికి దోహదపడుతుంది. నేటి ఆధునిక కాలంలో సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాల ప్రభావంతో ఒంటరితనానికి గురవుతున్న మనిషికి, ఇటువంటి సప్తాహాలు సమాజంతో మమేకమవ్వడానికి,పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడానికి చక్కని వేదికలు.సప్తాహ ముగింపు రోజైన ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించబోయే కార్యక్రమాలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.ఆ రోజు ఉదయం బ్రాహ్మణ సంఘంలో శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తికి జరిపే విశేష అభిషేకాలు,హోమాలు భక్తులకు కనువిందు చేయనున్నాయి.అగ్ని సాక్షిగా జరిగే హోమాల్లో ఇచ్చే ఆహుతులు ప్రకృతిని పవిత్రం చేస్తాయన్నది వేదోక్తి. అనంతరం నిర్వహించే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తుల మనస్సులను తృప్తి పరుస్తాయి. అదేవిధంగా మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం 'మానవ సేవయే మాధవ సేవ' అనే సూక్తిని నిజం చేస్తోంది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అనేది భారతీయ సంస్కృతిలో అన్నపూర్ణేశ్వరి అనుగ్రహంగా భావిస్తారు. ఈ అన్నదానంలో అందరూ కలిసి పంక్తులలో కూర్చుని భోజనం చేయడం వల్ల సమానత్వ భావన పెంపొందుతుంది.నిర్వాహకులు సంగనభట్ల నరేందర్ శర్మ ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక ఉత్సవంగా కాకుండా, లోక కళ్యాణం కోసం చేసే ఆధ్యాత్మిక క్రతువుగా అభివర్ణించారు. భక్తులందరూ ఈ పవిత్ర యజ్ఞంలో భాగస్వాములు కావాలని, శ్రీ సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్న సమేత హనుమంతుని కృపాకటాక్షాలు పొందాలని కోరడం వారి సేవా నిరతికి నిదర్శనం. యువత ఈ మార్గంలో నడవడం ద్వారా నైతిక విలువలను అలవరుచుకోవచ్చని, తద్వారా భావి భారత పౌరులుగా వారు ధైర్యవంతులుగా ఎదగగలరని ఈ కార్యక్రమం ఆశయం.ముగింపుగా చెప్పాలంటే,ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న ఈ హనుమాన్ చాలీసా పారాయణ సప్తాహం ఒక చైతన్య స్రవంతి.ఇది భక్తుల హృదయాల్లో భక్తి బీజాలను నాటుతూ,సమాజంలో శాంతిని నెలకొల్పుతోంది.నిత్యం ఒత్తిడితో కూడిన జీవనశైలిలో చిక్కుకున్న సామాన్యుడికి ఈ సప్తాహం ఒక రీఛార్జ్ సెంటర్ లాంటిది.భక్తి మార్గం ద్వారా శక్తిని పొంది,ఆ శక్తిని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటి చెబుతోంది.గోదావరి అలల గలగలలు,గంటానాదాల మధ్య మారుగుతున్న ఆంజనేయ నామస్మరణ ధర్మపురిని వైకుంఠధామంగా మార్చింది. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరంతరం జరగడం వల్ల మన సంస్కృతి, సంప్రదాయాలు సజీవంగా ఉండటమే కాకుండా, రాబోయే తరాలకు మన గొప్ప వారసత్వాన్ని అందజేసిన వారమవుతాము. హనుమంతుని అనుగ్రహంతో సకల జనులు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సప్తాహం ఆకాంక్షిస్తోంది.

# భక్తి ప్రపత్తులతో గుడ్ ఫ్రైడే వేడుకలు





**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 3 :** జగిత్యాల పట్టణంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో శుక్రవారం నాడు క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు.గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసు క్రీస్తు సిలువ మరణాన్ని స్మరిస్తూ సిలువపై పలికిన ఏడు మాటలను ధ్యానించారు. జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ లోగల సిఎస్ఐ వెస్లీ చర్చిలో ఆలయ గురువు జీవరత్నం ప్రత్యేక గుడ్ ఫ్రైడే దైవ సందేశాన్ని అందించారు. ప్రపంచ మానవాళి పాప విమోచన కోసం, దేవుని ప్రేమకు చిహ్నంగా యేసుక్రీస్తు సిలువపై తన ప్రాణాన్ని త్యాగం చేశాడని తెలిపారు. సిలువ మరణం ద్వారా మానవుల పాపాలకు పరిహారం చెల్లించి, రక్షణ, నిత్యజీవాన్ని ప్రసాదించాడని తెలిపారు. ఇది దేవుడు మనిషిపై చూపిన అపారమైన ప్రేమానురాగాలకు, త్యాగానికి నిదర్శనం అని ఆయన అన్నారు.అటు జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురి తో పాటు అన్ని మండల కేంద్రాల్లోని క్రైస్తవ ఆలయాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

## కన్నుల పండుగగా సీతారాముల రథోత్సవం



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 3 :** రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో సీతారాముల రథోత్సవం వేడుక శుక్రవారం కన్నుల పండుగ జరిగింది. స్వామివారిని రథంపై ఉంచి ప్రత్యేక పూజలు చేపట్టి ఊరేగించారు. ఆటవి గ్రామంలో ఉన్న సీతారామాలయం దర్శించుకోవడానికి చుట్టుపక్కల మండల ప్రజలు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్ ,మాజీ సర్పంచులు రాగి సాగరిక శ్రీనివాస్, కోసరి మహేష్,మాజీ ఎంపీపీ లౌడియ సంధ్యారాణి సురేందర్,అడ్వకేట్ చిలకమఱ్ఱి మదన్మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీరు సరఫరా ఇలా... వాడేది ఎలా..?

**-ఓబులాపూర్ తండాలో మురికి నీరు సరఫరా**

**-ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**



**చురకలు విలేకరి,మల్లాపూర్, ఏప్రిల్ 3 :** మల్లాపూర్ మండలంలోని ఓబులపూర్ తండా గ్రామ పంచాయతీ పాలక వర్గం వాటర్ ట్యాంకర్ ద్వారా మురికి నీళ్లను సరఫరా చేస్తున్నారని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని రోజుల క్రితం తాండలోని బోరు పాడై పోవడంతో గ్రామ పంచాయతీ నుంచి సరఫరా చేసే నీరు మురికిగా ఉండడంతో కనీసం బట్టలు ఉతకడానికి కూడా ఉపయోగపడని మురికి రంగు వచ్చిన నీళ్లను సరఫరా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తండావాసులకు కనీసం నీటి సౌకర్యాలను ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం దృష్ట్యా తాండవాసులకు త్రాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని వారు కోరారు.

## సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుర్ర రాములు గౌడ్**



**చురకలు విలేఖరి, పెగడపల్లి, ఏప్రిల్ 03 :** సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి సుశీల - పెద్ద సత్తయ్య కు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లును నిర్మించుకోగా,ఇందిరమ్మ ఇల్లును స్థానిక సర్పంచ్ ఒరుగల అరుణ - శ్రీనివాస్ తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ప్రారంభించి,గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి మహేష్,చాట్ల విజయభాస్కర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలేని వంశీధర్ రావు, మల్యాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చందర్

### -పెద్దపల్లిలో పార్టీ కార్యాలయం ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 3 :** పెద్దపల్లిలో శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యాలయాన్ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్ ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడిగా మెరుగు చందర్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు,లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీని విస్తరించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు చందర్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లి పార్టీని మరింత బలపరచడమే తన ప్రాధాన్యమని చెప్పారు. పెద్దపల్లిలో టీఆర్‌పీ కార్యాలయం ప్రారంభం కేవలం ఓ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రాంతీయ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు సంకేతంగా కనిపిస్తోందన్నారు. స్థానికంగా కొత్త నాయకత్వాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నం ద్వారా పార్టీ తన విస్తరణ వ్యూహాన్ని అమలు చేస్తోందని స్పష్టమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదశి అఖిల్ భాష, సంజీవ్, జాషువా, శివదాసు రమేష్, నరేష్, మెరుగు సతీష్, ఎర్రం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సెస్ సంస్థను ఎన్ పిడిసిఎల్‌లో విలీనం చేయాలి

### -కాంగ్రెస్ బిజెపి పార్టీల సర్పంచులు
### -కొనసాగించాలని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు
### పోటాపోటీగా తీర్మానాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 03 :** కాంగ్రెస్ బిజెపి పార్టీ లకు అనుకూలంగా సర్పంచులున్న చోట సెస్‌ను ఎన్‌పిడిసిఎల్‌లో విలినం చేయాలని తీర్మానాలు చేయగా బిఆర్ ఎస్ పార్టీకి అనుకూలంగా సర్పంచ్ లున్న ఛోట సెస్‌ను రద్దు చేయవద్దు కొనసాగించాలని పొటాపొటిగా తీర్మానాలు,చేసి వారివారి జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలకు పంపుకున్నట్లు తెలుస్తుంది.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏకంగా బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్‌మీట్ ఏర్పాటుచేసి సెస్ సంస్థను రద్దు చేయవద్దు కొనసాగించాలని డిమాండ్ చేసింది.సిరిసిల్ల సెస్ సమస్థ 13 మండలాలకు 56ఏండ్లుగా స్వతంత్ర సమస్థగా కొనసాగింది అనేక సేవలు అందించింది.సెస్ సంస్థలో అవినీతి ఆరోపణల దృశ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం లైసెన్సు రెన్యువల్ చేయలేదు,అంతేకాకుండా ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నోటి వరుణ్ రెడ్డి ఇటీవల విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు సెస్ పరిధిలోని విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని ఎన్‌పిడిసిఎల్‌లో ఉండే అన్ని సేవలు సెస్ పరిధిలో తెస్తామని సిఎండి వరుణ్ రెడ్డి వెల్లడించారు.గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో సెస్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలు వచ్చినాయి.2006లో చిక్కాల రామారావు సెస్ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆక్రమాలు బయటకు వచ్చాయి.అప్పుడు వివిధ తెలుగు దినపత్రికలలో వార్తలు గుప్పుమన్నాయి ,2022లో తిరిగి చిక్కల రామారావు సెస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు, 2023 నవంబర్ 12నసెస్‌లో అగ్ని ప్రమాదం జరిగింది.సెస్ కంప్యూటర్ గదిలో విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన సమాచారం మొత్తం కాలిబూడిద అయ్యాయి,అట్టిఘటనపై ఇప్పటివరకు దర్యాప్తు ఎటు తేలలేదు 2022సెస్ ఎన్నికల అప్పుడు బిఆర్ఎస్ పార్టీ అక్రమంగా గెలిచినట్లు ఆరోపణలు వచ్చాయి కాంగ్రెస్ బిజెపి డైరెక్టర్లు గెలిచిన రికౌంటింగ్ జరిపి తిరిగి బిఆర్ఎస్ డైరెక్టర్లే గెలిచినట్లు ప్రకటించు కున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి,సెస్‌లో జరుగుతున్న అవినీతి ఆరోపణల దృశ్య రాష్ట్ర ప్రభుత్వము లైసెన్స్ రెన్యువల్ చేయలేదేనే ఆరోపణలు వినిపిస్తున్నాయి .సెస్ సమస్థ రద్దయినట్లు అధికారులు ప్రభుత్వం ఇంకా ప్రకటించక ముందే సిరిసిల్ల సెస్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసింది.బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్న సర్పంచులతో ఇప్పటికే సెస్ సంస్థను రద్దు చేయవద్దంటూ కొనసాగించాలని తీర్మానాలు చేసింది అంతేకాకుండా శుక్రవారం సెస్ సంస్థను రద్దు చేయవద్దంటూ కొనసాగించాలంటూ ప్రెస్ మీట్‌లు కూడా ఏర్పాటు చేసింది , అదే స్పీడ్‌తో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా ఎన్పీడీసీఎల్ సెస్‌ను విలీనం చేయాలని డిమాండ్ చేసింది ప్రెస్ మీట్‌లు కూడా ఏర్పాటు చేస్తుంది.

**సెస్ సంస్థను రద్దు చేయాలి ఎన్‌పిడిసిఎల్‌లో విలినం చేయాల్సిందే**

**భారతీయ కిసాన్ సంగ్ ప్రతినిధి ధ్యాప దేవయ్య జోగినిపల్లి సంపత్ రావు,**

రైతులకు మేలు జరగాలంటే నాణ్యమైన విద్యుత్తు సరఫరా జరగాలంటే సిరిసిల్ల సెస్ సంస్థను ఎంపీడీసీఎల్ లో కలపాల్సిందేనని భారతీయ కిసాన్ సంగ్ ప్రతినిధులు ధ్యాపదేవయ్య జోగినిపల్లి సంపత్ రావులు అంటున్నారు.సెస్ ఎప్పుడో రద్దు అవ్వాలని పూర్తిగా అవినీతి ఆక్రమాలతో కూడుకున్నదని వెంటనే అవినీతిపరులను బయటపెట్టి వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలే లక్ష్యం

### -సిరిసిల్ల డివిజన్ ఇంజనీర్ శ్రీ అంజయ్య

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్,03 :** గంభీరావుపేట మండలంలోని ముస్తాబాద్ సెక్షన్ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ ఉద్యోగులు, ఓ & ఎం సిబ్బందితో వేసవి కార్యాచరణ, వ్యవసాయ సర్వీసుల మంజూరు, విద్యుత్ భద్రతపై ఎస్ ఈ బిక్షపతి ఆదేశాల మేరకు సిరిసిల్ల డివిజన్ ఇంజనీర్ అంజయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ ఇంజనీర్ అంజయ్య మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సేవలు అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో లోడ్ పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రమాదభరితంగా ఉన్న లైన్లను గుర్తించి మరమ్మతులు చేయడం, వంగిన విద్యుత్ స్థంభాలను తక్షణమే మార్చడం వంటి చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో పనులు నిర్వహించే ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని, హెల్మెట్, హ్యాండ్ గ్లౌజ్, ఎర్త్ రాడ్ వంటి భద్రతా పరికరాలు



లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు చేయరాదని స్పష్టం చేశారు.అదేవిధంగా గ్రామీణ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు (టూ+టూ) పెండింగ్‌లో ఉన్న సేవలను త్వరితగతిన విడుదల చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గంభీరావుపేట ఏ.డి.ఈ శ్రీనివాస్ , ఏ.ఈ విష్ణు తేజ , ఓ ఢ ఎం సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీభక్త ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా మెగి నర్సయ్య



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 03 :** ఎల్లారెడ్డిపేట మండలం కిషన్ దాస్ పేటలోని శ్రీభక్త ఆంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షులుగా మేగి నర్సయ్య (ఐఓబి బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయ్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా వడ్నాల లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శిగా గాజుల దేవదాస్ గౌరవ సలహాదారులుగా లింగాపూర్ ఆంజనేయులు వడ్నాల నారాయణలను ఎన్నుకున్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) ఏప్రిల్ 3 :** మంథని పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ అరిసె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చిన్నారులు తమ ప్రాథమిక విద్యను పూర్తిచేసి ఉన్నత విద్య దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తిత్వ వికాసానికి పునాది అని, ప్రాథమిక దశలోనే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, లక్ష్యసాధన వంటి విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ డే వంటి వేడుకలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు భవిష్యత్ లక్ష్యాల వైపు దృష్టి సారించేందుకు ప్రేరణనిస్తాయని తెలిపారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జాఫర్ హుస్సేన్,సుదర్శన్ రెడ్డి,నరేష్‌లు,ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 3 :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అధికారికంగా ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఆ మహనీయుడికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అధికారులు, కురుమ సంఘం ప్రతినిధులు నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన త్యాగం ప్రజల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటానికి ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహానుభావుడు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, కురుమ సంఘం ట్రస్ట్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎగుర్ల అశోక్, మహిళా అధ్యక్షురాలు కర్రె పావని, మీసా రమాదేవి, బీసీ సంఘం నాయకురాలు గుంటి స్వరూపతో పాటు కురుమ సంఘం నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలి

## -మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ డిమాండ్



**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఏప్రిల్, 03 :** సిర్సపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన డంప్‌యార్డ్‌ను తక్షణమే రద్దు చేయాలని హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ మస్జిద్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశం లో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ డిమాండ్ చేశారు,డంప్ యార్డ్ ఏర్పాటు వల్ల వాయు కాలుష్యం,జల కాలుష్యం, పంటలు వేయడానికి వీలు లేకుండా భూమి కాలుష్యం,విషపూరిత వాయువుల వల్ల ప్రమాదకర వైరస్‌ల వ్యాప్తి వంటి సమస్యలు ఏర్పడి హుజురాబాద్ మండల పరిధిలో గల ప్రజల జీవనం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు,డంప్‌యార్డ్ వల్ల ప్రజలు తీవ్రమైన వ్యాధులకు గురి అవుతారని, కరోనా కంటే ప్రమాదకరమైన వైరస్‌లు వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపారు.పచ్చని హుజురాబాద్‌ను నాశనం చేయొద్దని,హుజురాబాద్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే డంప్ యార్డ్ రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కరీంనగర్ ఇన్చార్జి మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు,బీసీ రవాణాశాఖమాత్యులు పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు కు విజ్ఞప్తి చేశారు.ఒకవేళ ప్రభుత్వం డంప్ యార్డ్ రద్దు చేయని పక్షంలో రానున్నరోజుల్లో హుజురాబాద్ మండలంలోని ముస్లింలతో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో ఇస్మాయిల్, అంకూస్,అఫ్సర్,మెరాజ్,రహీం, సమీర్, వజీర్,వాజిద్,చాంద్ పాషా,అన్సారీ, షాను,అన్ను,షారుక్ మహమూద్, దస్తగిరి,హబీబ్ పాషాబబ్లూ,సోహెల్, సోహెబ్,రఫీక్, ఆఫ్రోజ్,అహ్మద్,సాజీత్ తదితరులు పాల్గొన్నారు

# టెంపుల్ చైర్మన్ లక్ష్మణ్‌కు కవ్వంపల్లి పరామర్శ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 03 :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయకమిటీచైర్మెన్ బండారిపల్లి లక్ష్మణ్‌ను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శిం చారు.శుక్రవారం కరీంనగర్‌లోని లక్ష్మణ్ ఇంటికివెళ్లిన ఎమ్మెల్యే ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులు,ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్‌ను పరామర్శించిన వారిలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కంది అశోక్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

**నుస్తులాపూర్‌లో...**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మీదాబాను మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దాబా నిర్వాహకుడు నందికొండ శేఖర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,బుదారపు శ్రీనివాస్,ఎస్ కొండలరావు,గోగూరి నరసింహారెడ్డి,పొన్నాల చిరంజీవి,ద్యావ శ్రీనివాసరెడ్డి,కొమ్మెర రవీందర్ రెడ్డి, సంగు వేణు,నందికొండ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మొగిలిపాలెంలో...**

తిమ్మాపూర్ మండలంమొగిలిపాలెం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దుడ్డెల రాజమల్లు- విజయ దంపతుల కుమార్తె మనీషా వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంటకాంగ్రెస్‌పార్టీ నాయకులు మండలకాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్,మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు, లింగయ్య, శ్రీనివాస్, రాజిరెడ్డి, మల్లయ్య, రమేష్, రవి, కిరణ్ కుమార్,సతీష్ రెడ్డి,జనార్దన్‌రావు తదితరులు ఉన్నారు.

**వల్లంపట్లలో...**

ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎలగందుల బాలయ్య మనవడు కార్తీక్ వివాహానికి హాజరై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకకు హాజరైన వారిలో మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, వల్లంపట్ల సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్,ఉప సర్పంచ్ కె.రాజు,పార్టీ నాయకులు మేకల శ్రీనివాస్,గజ్జల రాజశేఖర్, ఎలుక అనిల్ కుమార్,బంగారు ఆంజనేయులు నాగరాజు తదితరులు ఉన్నారు.

# నేత్రదాత కుటుంబానికి అభినందనలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 3 :** నేత్రదాత మెండే పుట్ట అంకులు సంస్మరణ సభను నిర్వహించిన కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, పాలకుర్తి మండల అధ్యక్షులు పృథ్వీరాజ్‌శుక్రవారం పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం కన్నాల, షలపల్లి గ్రామ నివాసి నేత్రదాత సంస్మరణ సభను వారి కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, పాలకుర్తి మండల అధ్యక్షులు పృథ్వీరాజ్...నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించినారు. సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను భార్య లక్ష్మీదేవి, కొడుకులు కోడన్లు మెండే శ్రీనివాస్ -సత్యవతి, అంజయ్య - అనసూర్య, సత్యనారాయణ - రాధ, కుమార్ - వసంత కూతురు అల్లుడు దరవేణి సునీత - రాజు మరియు మనుమలు మనుమరండ్లకు అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జిల్లా సలహాదారులు దేవీ లక్ష్మినర్సయ్య, ప్రతినిధులు క్యాతం మల్లేశం, చింతకింది కనకయ్య, బొడ్డుపెల్లి లక్ష్మణ్, మేన మహేందర్, కుందరపు సతీష్,ఆరుకల సతీష్, బుర్ల నారాయణ, ముంజ రాజు, డా. మల్లేశం, లక్ష్మణ్ రావు పాల్గొని నేత్రదాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపినారు.సమాజ హితం కాంక్షించి నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## జాతరలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 3 :** లక్ష్మీ నరసింహ స్వామి వారి జాతరలో పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొన్నారు.జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ. యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి జాతర మహోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నరసింహ స్వామి వారి దేవాలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు విప్ , ఎమ్మెల్యే విజయరమణ రావు కి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చెర్మన్ కొమ్మ పోచాలు,జూలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,బొజ్జ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సర్పంచ్ గొట్టేముక్కాల రజిని రవీందర్ రెడ్డి సర్పంచ్ తోగారు శ్రీనివాస్, దండే వెంకటేష్, పెంట కిషోర్,కందుకూరు అంజయ్య, జక్కని శెంకరయ్య,పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల జిల్లా ఉపాధ్యక్షులుగా ఆరగొండ సంతోష్



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 03 :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆరగొండ సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి లు ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది.వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఆరగొండ సంతోష్ ను ఎన్నుకోవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏకపక్షంగా వ్యవహరిస్తున్న వీణవంక గ్రామపంచాయతీ కార్యదర్శి



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 03 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈనెల 2 తారీఖున గ్రామసభలు నిర్వహించారు.వీణవంక గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించగా పంచాయతీ కార్యదర్శి యశోద ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదనీ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసి సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ.. వీణవంక గ్రామపంచాయతీలో గ్రామసభ ను తూ తూ మంత్రంగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, స్థానిక సమస్యల పై ఈ 99 రోజుల కార్యా చరణ ద్వారా ప్రజలకు పాలనను మరింత దగ్గరవుతుంది.కనీసం ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న కార్యదర్శి యశోద పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

# మంథని ప్రాంత ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం

**-40ఏండ్లుగా మా కుటుంబానికి మీరు సేవే చేసే అవకాశం కల్పించడం మా అదృష్టం**
**-ముత్తారంలో మాజీ స్పీకర్ శ్రీపాద రావు ఉచిత కంటి వైద్య శిబిరం**
**-ప్రారంభోత్సవంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ముత్తారం) ఏప్రిల్ 3 :** మంథని నియోజక వర్గ ప్రాంత ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యమని, 40ఏండ్లుగా మా కుటుంబానికి మీరు సేవే చేసే అవకాశం కల్పించడం మా అదృష్టమని ముత్తారంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు స్మారకర్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ కు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ముత్తారం జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి తో కలిసి శ్రీనుబాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి శ్రీపాదరావు ఆశయాలను కొనసాగించేందుకు మంథని ప్రాంత ప్రజలకు నిత్యం సేవ చేయడమే తమ కుటుంబ బాధ్యత అని, బాధలో ఉన్నవారు తమకు ఫోన్ చేస్తే మేము బాధ్యతగా వారికి సేవలు అందించడం మా బాధ్యత అని శ్రీనుబాబు తెలిపారు.పెద్దపల్లి డిసిపి, గోదావరిఖని ఏసిపి, ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి సదానందం, బాలాజీ, జగన్ మోహన్ రావు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో కృషి చేశారని కొనియాడారు. వారి సహకారంతోనే పేద ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో అవసరం ఉన్నవారికి ఆపరేషన్ చేయబడునని, నాణ్యమైన కండ్ల అద్దాలు కూడా ఉచితంగా అందిస్తామన్నారు. ఈ ఉచిత క్యాంపు శనివారం కూడా కొనసాగుతుందని మండలంలోని ప్రతి ఒక్కరు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**బీదవారికి ఉచిత సేవలు అందిస్తున్న పుష్పగిరి వైద్య బృందానికి అభినందనలు**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాద రావు స్మారకర్థం గ్రామీణ ప్రాంతాల్లోని బీదవారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పుష్పగిరి వైద్య బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందనలు తెలిపారు. ముత్తారంలో ఉచిత వైద్య కంటి శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ శిబిరానికి మొదటి రోజు భారీ స్పందన వచ్చింది దాదాపు 1000 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డిఎంహెచ్ ఎం ప్రమోద్ కుమార్, ఏసిపి రమేష్, సిఐలు రాజు గౌడ్, ప్రసాద్ రావు, ఎస్ఐలు రవికుమార్, శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా సందెనవేన మహేందర్ యాదవ్ తో పాటు పుష్పగిరి వైద్య సిబ్బంది, ప్రదీప్, వేణు బృందం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లు అంతటి అన్నయ్య గౌడ్, కోట రాజబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఉపాధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్, మండల కాంగ్రెస్ నాయకులు తూటి రఫీ, బుచ్చం రావు, సుదాటి సంపత్ రావు, నూనెటి కృష్ణ యాదవ్, తాటిపాముల శంకర్, డాక్టర్ చారి, కోల విజయ్ గౌడ్, మండలంలోని సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**-అంతర్గాం తహాసిల్దార్ తూము రవీందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 3 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామంలోని శ్రీ నూకాంబిక అమ్మవారి ని, సుందిళ్ల లక్ష్మీ నృసింహా స్వామిని అంతర్గాం తహ శీల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ -ఉమాదేవి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు రవీందర్ పటేల్ మాట్లాడుతూ నేను ఎక్కడ విధులు నిర్వహించిన అక్కడ ఉన్నటువంటి ప్రజలే నా కుటుంబం అనుకోని అక్కడి ప్రజల కోసం మా దంపతులం తప్పకుండా పూజలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగానే శ్రీ నూకాంబిక అమ్మవారి ని, సుందిళ్ల లక్ష్మి నృసింహ స్వామి వారిని దర్శించుకొని వారి అనుగ్రహంతో మండలంలోని,జిల్లాలోని ప్రజలు వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ,అష్ట ఐశ్వర్యాలు కలిగేలా ఆ దేవానదేవతలు వీరందరిపై అనుగ్రహం ఆశీస్సులు ఇవ్వాలని నూకాంబిక అమ్మవారిని, సుందిళ్ల శ్రీలక్ష్మీ నృసింహ స్వామిని వేడుకోని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే అటువంటి స్థానిక వాస్తవం రిపోర్టర్ కందుగుల సంతోష -కుమార్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆ దంపతులను మా దంపతులం తూము రవీందర్ పటేల్ ఉమాదేవి దంపతులం వారికి నూతన వస్త్రాలను సమర్పించి ఆ దంపతులను ఆశీర్వదించడం జరిగిందని, పుణ్య దంపతులైన తూము రవీందర్ పటేల్ వారి సతీమణి ఉమాదేవి అంతర్గం తహశీల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌర అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తహశీల్దార్ ,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ ఉమాదేవి దంపతులు, స్థానిక సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్, పూజారి పేరం బుదురు రామాచార్యులు, స్థానిక ప్రజలు, యువకులు, శ్రేయోభిలాషులు,పాల్గొన్నారు.

# ఘనంగా ఏఎంసి వైస్ చైర్మన్ రాంరెడ్డి జన్మదిన వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య ఎజిపి పసుల కృష్ణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 03 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ ఏఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి 58వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనం గా జరిగాయి.జన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,సర్పంచ్ల ఫోరం అద్యక్షులు దోమ్మాటి నర్సయ్య ఎజిపి పసుల కృష్ణ లు పాల్గొని కేక్కట్ చేసి రాంరెడ్డికి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్ని బాబు,బండారి బాల్ రెడ్డి గుర్రాల రాజిరెడ్డి మెండె శ్రీనివాస్ యాదవ్ గంట బుచ్చాగౌడ్,దుంపెన రమేష్ కస్తూరి ప్రవీణ్ రెడ్డి,సాన రవి సోసల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా రాంరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు,

# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి సాదర స్వాగతం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 3 :** కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం రాత్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ సాదర స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబోకే అందించి శాలువాతో సత్కరించారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు)నాయకులు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓతో పలు అంశాలపై చర్చించారు. మీడియా అకాడమీ చైర్మన్ ను కలిసిన వారిలో సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఉషారాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు (ఐజేయు) గాండ్ల శ్రీనివాస్, జర్నలిస్టు యూనియన్ నాయకులు ఒంటెల కృష్ణ,ఎలగందుల రవీందర్,చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డ్ పై హుజురాబాద్‌ను హీటెక్కించిన కౌశిక్

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**



డంపింగ్ యార్డ్ అంశమే ప్రస్తుతం హుజరాబాద్ ఎజెండాగా మారింది. ఇక్కడ ప్రభుత్వం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ అంటే చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ను సిరిసపల్లి సమీపంలో నిర్మించాలని ప్రతిపాదించిన విషయం తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ హుజురాబాద్లో ఆందోళనలు జరుగుతున్నాయి. ఇప్పటికే అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తాజాగా హుజురాబాద్ బంద్ కు పిలుపునిచ్చారు.బంద్ విజయవంతం కోసం అన్ని వ్యాపార సామాజిక వర్గాలతో చర్చించారు.జేఏసీ నాయకులతోనూ మాట్లాడారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయన బంద్‌ను పర్యవేక్షిం చారు.బంద్ సంపూర్ణంగా సక్సెస్ అయింది. డంపింగ్ యార్డ్ వల్ల రాబోయే అనర్థాలను ఆయన అన్ని సంఘాలకు వర్గాలకు వివరించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఈ అంశంపై ఒకటి కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టిన కౌశిక్**

రెండు రోజుల క్రితం సిరిసపల్లి డంపింగ్ యార్డ్ సైటును సందర్శించిన కౌశిక్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హుజరాబాద్ లో డంపింగ్ యార్డ్ ను ప్రతిపాదించారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను చూపించారు. అలాగే తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు గానీ, బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నాటి సిరిసపల్లి గ్రామపంచాయతీ గాని హుజురాబాద్ మునిసిపాలిటీ గాని ఈ అంశంపై చర్చించలేదని అలాగే ఎలాంటి తీర్మానాలు ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ కు తానే కారణమని ప్రచారం చేస్తున్న వారు ఏ ఒక్క ఆధారం చూపిన తాను శాశ్వతంగా రాజకీయాలనుండి తప్పుకుంటానని ఆయన సవాల్ చేయడం గమనార్హం. అలాగే రాజకీయ పార్టీలన్నీ దీనిపై ఉద్యమించాలని, తాను కూడా ఆందోళనలో భాగస్వామిని అవుతానని ఆయన పిలుపునిచ్చారు. తాను బతికున్నంత వరకు డంపింగ్ యార్డ్ రాదని, దాని నిర్మాణం జరగనివ్వనని, ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఆయన బలంగా చెప్పారు. బంద్ నిర్వహించడం ద్వారా ఆయన అధికార పార్టీని ఇరుకున పెట్టడంతో పాటు.. తనపై చేసిన, వస్తున్న ప్రచారానికి అడ్డుకట్ట వేశారు. ప్రభుత్వానికి కక్ష ఉంటే తనపై తీర్చుకోవాలి గాని తన ప్రజలపై కాదని ఆయన అన్న మాటలు కూడా జనాల్లోకి వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ తో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన చెప్తూనే.. దానికి తన వ్యతిరేకమని, దాన్ని అడ్డుకునేందుకు ఇంతవరకైనా వెళ్తానని బలమైన సంకేతాలు ఆయన జనంలోకి తీసుకువెళ్లారు. తనపై వస్తున్న అసత్య ప్రచారాలకు ఆయన అడ్డుకట్ట వేసినట్టు అయింది.

# జగిత్యాల అభివృద్ధికి ప్రభుత్వం సానుకూలంగా ఉంది

**-కౌన్సిల్ ఆమోదం పొందిన పనులకు నివేదికలు సిద్ధం చేయాలి**

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఏప్రిల్ 3 :** జగిత్యాల అభివృద్ధికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, కౌన్సిల్ ఆమోదం పొందిన పనులకు నివేదికలు సిద్ధం చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి రూ. 50కోట్ల యూఐడిఎఫ్ నిధులు, రూ. 12.5 కోట్ల రాష్ట్ర నిధులతో 8 ప్యాకేజీలతో పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో కొన్ని మార్పులు చేసి మళ్లీ టెండర్లు పిలువాలని సూచించారు. సోమవారం సిడిఎంఎ ఇంజనీర్ ఇన్ చీఫ్ తో కలిసి జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు, టౌన్ ప్లానింగ్ పై పలు అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు. పట్టణం లోని ప్రధాన వీధులు ప్రధాన రోడ్డులు, డ్రైనేజీలు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. జగిత్యాల ప్రజల చిరకాల కల అయిన యావర్ రోడ్డు విస్తరణపై టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలన్నారు. కౌన్సిల్ ఆమోదం తెలిపిన పనులపై నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, కమిషనర్ హెచ్ఎం.స్పందన, టిపివో శ్రీనివాస్, ఏఈ అనిల్, లక్ష్మి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బొమ్మకల్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

**-ఇద్దరు యువకులు మృతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 03 :** కరీంనగర్ నగరం బొమ్మకల్ శివారులో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

**ప్రమాద వివరాలు:**

శుక్రవారం రాత్రి సుమారు 10:15 గంటల ప్రాంతంలో తీగల వంతెన వైపు నుండి అతివేగంతో వస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు (నెం. TS 02 E 3223),బొమ్మకల్ శివారులోని సమీర్‌దాబా ముందు పార్క్ చేసి ఉన్న లారీని వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది.కారు అతివేగంగా ఉండటం తో లారీ కిందకు దూసుకుపోయింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు యువకులలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు.

**మృతులు :**

1. సయ్యద్ అబ్దుల్ రెహమాన్ (19), కరీంనగర్.
2. సయ్యద్ అతియాబ్ హుస్సేన్ (21), కరీంనగర్ (డ్రైవర్).

**క్షతగాత్రులు:**

1. మహమ్మద్ అద్నాన్ (18): తలకు తీవ్రగాయాలయ్యాయి.ప్రస్తుతం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.
2. మహమ్మద్ అబ్రార్ (20): స్వల్ప గాయాలతో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**సి.పి.పర్యవేక్షణ:**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం స్వయంగా ఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును స్థానిక రూరల్ ఏసీపీ విజయ కుమార్ మరియు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితి ప్రశాంతంగా ఉందని, అతివేగమే ఈ ప్రమాదానికి ప్రాథమిక కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



# గాదె బాల్ రెడ్డి మరణం సీపీఐకి,వారి కుటుంబానికి తీరని లోటు

**-ఎర్రజెండా కప్పి నివాళ్లర్పించిన సీపీఐ నేతలు చాడ వెంకటరెడ్డి,పంజాల శ్రీనివాస్**



**చురకలు విలేఖరి చిగురు మామిడి,ఏప్రిల్ 3 :** తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ,మండలంలో పార్టీ బలోపేతం కోసం తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన గాదె బాల్ రెడ్డి మరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి, వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం తుది శ్వాస విడిచిన బాల్ రెడ్డి మృతదేహంపై చాడ వెంకటరెడ్డి తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ జడ్పీటీసీ అందె స్వామి రెడ్ క్లాత్ మరియు సిపిఐ జెండా కప్పి,పూలమాల వేసి నివాళు లర్పించారు.సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇందుర్తి ప్రాంతంలో సిపిఐ బలోపేతం కోసం నాడు గునుకుల జనార్ధన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్యాలు,గునుకుల రాంరెడ్డి లతో కలిసి పనిచేశారని,1980 ప్రాంతంలో సిపిఐ నాయకులపై అనేక దాడులు,హత్యలు జరిగాయని అయిన ప్పటికీ మొక్కవోని ధైర్యంతో పార్టీని నమ్ముకొని కార్యకర్తల కు అండగా నిలిచినారని, అప్పటినుండి పార్టీ బలోపేతం కోసం పార్టీ నాయకులను ప్రజాప్రతినిధులుగా గెలిపించడం కోసం నిరంతరం కష్టపడుతూ పనిచేశాడని, ఇందుర్తి పాల డైరీ మొట్టమొదటి చైర్మన్ గా పనిచేశారని,కొంత కాలం విఆర్ఓ గా పనిచేశారని అటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటు గ్రామాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశాడని వెంకటరెడ్డి పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేశారని, ప్రధానంగా ఇందుర్తి ప్రాంతంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల కోసం చేశాడని,అనేక పోరాటాల లో కీలక భూమిక పోషించిన వ్యక్తి అని,విలువలతో కూడిన జీవితాన్ని గడిపారని అలాంటి గొప్ప వ్యక్తి బాల్ రెడ్డి మృతి అత్యంత బాధాకరమని ,పార్టీకి,వారి కుటుంబానికి తీరని లోటని బాల్ రెడ్డి మరణం పట్ల సిపిఐ జిల్లా సమితి పక్షాన సంతాపాన్ని ప్రకటిస్తు వారి కుటుంబానికి సానుభూతి తెలుపు తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.బాల్ రెడ్డి కి నివాళ్ళర్పించి, అంత్యక్రియల్లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మీ,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,బూడిద సదాశివ,సీపీఐ శాఖ కార్యదర్శి ఎం.డి.ఉస్మాన్ పాషా,వార్డు సభ్యులు అందె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రద్దు విషయాన్ని

# సీఎం దృష్టికి తీసుకువెళ్లండి

**-రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 3 :** హుజూరాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ కం వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ శుక్రవారం ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ ని కలిశారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం వల్ల రాబోయే అనర్థాలను, ఇక్కడి పరిస్థితులను వివరించారు.ప్రజల, రైతుల మనోభావాలు అర్థం చేసుకొని వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటును రద్దు చేయాలని కోరారు. ప్లాంట్ నుండి వెలువడే కాలుష్యం, వ్యర్థాల వలన పంట పొలాలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. జనావాసాల మధ్య కాకుండా వేరేచోటుకి దీన్ని మార్చాలని కోరారు. దీని నిర్మాణానికి వ్యతిరేకంగా హుజరాబాద్ లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి అన్న విషయాన్ని, ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు అన్న అంశాన్ని ప్రణవ్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్లాంట్ నిర్మాణం అయితే దాని ప్రభావం కాంగ్రెస్ పార్టీపై పడుతుందన్న విషయాన్ని కూడా ఆయన స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. రెండవ సారి వేం నరేందర్ రెడ్డి ని కలిశామని దీనిపై ముందుకు వెళ్లొద్దని, సీఎం దృష్టికి డంపింగ్ యార్డ్ విషయాన్ని తీసుకువెళ్లాలని కోరినట్టు తెలిపారు.

## నగరంలో నిబంధనలకు

# విరుద్ధంగా ఉన్న టెంట్లు తొలగింపు



**-ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్**

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, ఏప్రిల్ 3 :**

కరీంనగర్: నగరంలో వాహనాల అద్దాలకు నిబంధనలకు విరుద్ధంగా నల్లటి ఫిల్మ్ అమర్చుకున్న కార్లపై ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నగరంలోని ప్రధాన కూడళ్లయిన బస్టాండ్ ఆవరణ మరియు డి.ఐ.జి ఆఫీస్ కార్నర్ ప్రాంతాల్లో ఈ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా సుమారు 10 కార్లను గుర్తించిన పోలీసులు, వాటికి ఉన్న బ్లాక్ ఫిల్మ్‌ను అక్కడికక్కడే తొలగించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వాహనాల అద్దాలకు ఎలాంటి నల్లటి కోటింగ్ లేదా ఫిల్మ్ ఉండకూడదని, ఇది భద్రతా పరంగా ముప్పుగా మారుతుందని అధికారులు స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానా విధించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పనులు పునరావృతం కాకుండా కౌన్సెలింగ్ ఇచ్చారు. నగరంలో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు స్వచ్ఛందంగా తమ కార్లకు ఉన్న బ్లాక్ ఫిల్మ్‌ను తొలగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఆర్.ఎస్.ఐ శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.